

2

## అహం వీడితే
# గొడవలకు చోటుండదు

ప్రజలు సోదరభావంతో మెలగాలి

త్వరితగతిన కేసుల పరిష్కారమే లక్ష్యం

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 23 | ఆగస్టు | 2026 | పేజీలు: 08





## ఒక్క ఛాయాచిత్రం
# వేయి పదాల భావానికి ప్రతీక

**ఘనంగా ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవ వేడుకలు**

**కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి కలెక్టరేట్‌లోని ఫిర్యాదుల స్వీకరణ మందిరంలో శనివారం జిల్లా ఫోటో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఛాయాచిత్ర పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. తనకు ఫోటోగ్రఫీ అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. చిన్నతనంలో రీల్ కెమెరాలతో ఛాయాచిత్రాలు తీసి, వాటిని ఫోటో ప్రయోగశాలలో ముద్రించుకునే రోజులను ఆయన గుర్తుచేసుకున్నారు. జీవితంలో కొన్ని ఛాయాచిత్రాలు ఎప్పటికీ చెరిగిపోని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని అన్నారు. ఒకే ఛాయాచిత్రాన్ని ఒక్కొక్కరు ఒక్కో విధంగా అర్థం ..మిగతా 2లో



## మంటల్లో చిక్కుకొని
# ఇద్దరు మృతి

హేజీలో ఫార్మా కంపెనీలో ఘోర అగ్ని ప్రమాదం

భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం" హేజీలో ఫార్మా కంపెనీ"లో పేలిన రియాక్టర్..

ఇద్దరు కార్మికుల మృతి....

మరో ఇద్దరి పరిస్థితి విషమం..


మరో కొంత మందికి తీవ్ర గాయాలు

భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వలన వరుస ప్రమాదాలు...

కొద్ది నెలల వ్యవధిలోనే రెండు ఘోర ప్రమాదాలు..

కంపెనీ వద్ద పెద్ద ఎత్తున గ్రామస్తుల ఆందోళన...






**యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా, బోధన్ పోచం పల్లి మండలం, దోతిగూడెం గ్రామ పరిధిలోని "హేజీలో ఫార్మా కంపెనీ"లో శుక్రవారం రాత్రి రియాక్టర్ పేలి ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.కొద్ది నెలల వ్యవధిలోనే రెండవసారి ప్రమాదం జరగడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాదం జరగడంతో కంపెనీ నుంచి వెల వడుతున్న విష రసాయనాల ఘాటుతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమకేమీ జరుగుతుందోనన్న భయంతో అర్ధరాత్రి దిక్కుతోచని పరిస్థితిలో గజగజ వణికి పోయారు. ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలు ..మిగతా 2లో

## రాజ్ బహదూర్
# ఆశయ సాధనకు కృషి





**యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**పేదల చదువుకు అండగా నిలవాలి**

**మాజీ మంత్రి హరీశ్ రావు**

**రాజ్ బహదూర్ వెంకట్రామ రెడ్డి విగ్రహావిష్కరణ**

**సిద్దిపేట, అక్షిత బ్యూరో:** రాజ్ బహదూర్ వెంకట్రామ రెడ్డి ఆశయాలను యువత ..మిగతా 2లో

# సత్వర పరిష్కారమే లక్ష్యం

**ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో మూడు రోజులుగా కొల్లాపూర్ లో విస్తృత పర్యటన**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ ప్రజా సమస్యలు సత్వరం పరిష్కారం కావాలనే లక్ష్యంతో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. వరుసగా మూడో రోజు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి ఒకవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూనే, మరోవైపు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో క్రీడా మౌలిక వసతుల ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక
ఆదివారం |23| ఆగస్టు | 2026

## రాజ్ బహదూర్ ఆశయ సాధనకు కృషి

**మొదటి పేజీ తరువాయి...**

ఆదర్శంగా తీసుకుని సమాజానికి సేవ చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేట రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్ బహదూర్ వెంకట్రామ రెడ్డి 157వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డితో కలిసి వెంకట్రామరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఒక వ్యక్తి తాను మాత్రమే ఎదగడం గొప్పతనం కాదని, తనతో పాటు మరో పది మందిని పైకి తీసుకురావడమే నిజమైన గొప్పతనమని హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్ కోత్వాల్‌గా పనిచేసిన కాలంలోనే భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు హాస్టల్ ఏర్పాటు చేసిన రాజ్ బహదూర్ వెంకట్రామ రెడ్డి దార్శనికతను ఆయన కొనియాడారు. రాజ్ బహదూర్ ఏర్పాటు చేసిన హాస్టల్‌లో చదువుకుని ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారని, ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సిద్దిపేటలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంచి హాస్టల్ లేదా పాఠశాల ఏర్పాటు చేసే అంశంపై కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకోవాలని, దానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో 2012-13 ప్రాంతంలో ప్రారంభించిన రెడ్డి భవనం పట్టణంలోని తొలి ఏసీ ఫంక్షన్ హాల్ అని హరీశ్ రావు గుర్తుచేశారు. అనంతరం అన్ని కులాలు, వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ ముదిరాజ్, యాదవ్, గౌడ, ఎస్సీ, ఎస్టీ తదితర వర్గాలకు కూడా ఫంక్షన్ హాళ్లు నిర్మించామని తెలిపారు. ప్రస్తుత కమిటీ ఫంక్షన్ హాల్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు వినియోగించాలని ఆయన సూచించారు. అందులో 50 శాతం రెడ్డి సామాజిక వర్గంలోని పేద విద్యార్థులకు, మరో 50 శాతం ఇతర వర్గాల పేద పిల్లల విద్యకు కేటాయించాలని కోరారు. ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యకు సీట్లు వచ్చినా ఫీజులు చెల్లించలేని నిరుపేద విద్యార్థులకు అండగా నిలిస్తే ఒక తరాన్నే మార్చే అవకాశం ఉంటుందని అన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచనకు మేడిపల్లికి చెందిన రైతు ముక్కిస పాపిరెడ్డి కుటుంబం ఉదాహరణగా నిలిచిందని హరీశ్ రావు తెలిపారు.

## సత్వర పరిష్కారమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులు, యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో స్టేడియాల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా శనివారం పెంట్లవెల్లిలో స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొల్లాపూర్ పట్టణంతో పాటు వీపనగండ్ల, పానగల్ మండలం కేతపల్లి గ్రామం, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో స్టేడియాల నిర్మాణానికి కసరత్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ ప్రక్రియ వివిధ దశల్లో ఉందని, అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యూటేషన్లకు ఏళ్ల తరబడి తిప్పించుకోవడమేంటి? అధికారులపై మంత్రి ఆగ్రహం అనంతరం పెంట్లవెల్లి మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై అధికారులతో మంత్రి చర్చించారు. ప్రజలు, రైతులు తమ సమస్యలను మంత్రికి వివరించగా ఆయన ఓపికగా విని వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై పలువురు రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మ్యూటేషన్ల కోసం దీర్ఘకాలంగా మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై మంత్రి జూపల్లి తీవ్రంగా స్పందించారు. ఏళ్ల తరబడి ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం సరికాదని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వస్తే సత్వరం పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

రెవెన్యూ సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జవాబుదారీతనంతో పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, క్షేత్రస్థాయిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే తన పర్యటనల ఉద్దేశమని మంత్రి తెలిపారు.

## ఒక్క ఛాయాచిత్రం వేయి పదాల భావానికి ప్రతీక

**మొదటి పేజీ తరువాయి...**

చేసుకుంటారని, ఒక్క ఫోటో ద్వారా ప్రజల్లోనూ, ప్రభుత్వ యంత్రాంగంలోనూ కదలిక తీసుకురాగల శక్తి ఉందని పేర్కొన్నారు. వార్తాపత్రికల్లో ఛాయాచిత్రానికి ఎంతో ప్రాధాన్యత ఉందని కలెక్టర్ తెలిపారు. వార్తను చదివే ముందు చాలామంది ముందుగా ఛాయాచిత్రాన్ని పరిశీలించి వార్త ప్రాధాన్యతను అంచనా వేస్తున్నారని అన్నారు. అనేక భావాలను, సంఘటనలను ఒక్క ఛాయాచిత్రం సులభంగా ప్రజలకు చేరవేస్తుందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో ఫోటోగ్రఫీ రంగంలో అనేక మార్పులు వచ్చాయని, ఫోటో జర్నలిస్టులు ప్రజా సమస్యలతో పాటు సమాజానికి ఉపయోగపడే అంశాలను తమ కెమెరాల్లో బంధించాలని సూచించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. ఫోటో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను పరిశీలిస్తుంటే గతంలో జరిగిన అనేక సంఘటనలు కళ్లముందు కదలాడినట్లు అనిపించిందన్నారు. వెయ్యి పదాలు చెప్పలేని విషయాన్ని ఒక్క ఛాయాచిత్రం సులభంగా అర్థమయ్యేలా చెబుతుందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలని సూచించారు. డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఒక ఛాయాచిత్రాన్ని చూడగానే దానికి సంబంధించిన జ్ఞాపకాలు మనసులో మెదులుతాయని అన్నారు. ఎండా, వానలను లెక్కచేయకుండా వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ చరిత్రలో నిలిచిపోయే అనేక






ఛాయాచిత్రాలను ఫోటో జర్నలిస్టులు చిత్రీకరిస్తున్నారని కొనియాడారు. ఫోటో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ.. మాటలకు అందని భావాలను, అద్భుతమైన క్షణాలను ఒక్క ఛాయాచిత్రం ద్వారా తెలియజేయవచ్చని అన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ ప్రజా సమస్యలను వార్తలు, ఛాయాచిత్రాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రతినిధి ఎం.ఏ.కే. ఫైసల్ మాట్లాడుతూ.. ఫోటో జర్నలిజం రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కొత్త సవాళ్లను ఎదుర్కొంటూ ఫోటో జర్నలిస్టులు తమ వృత్తి నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ.. ఒక వార్తకు ఛాయాచిత్రం మరింత ప్రాధాన్యతను, ప్రత్యేకతను తీసుకువస్తుందని అన్నారు. అనేక సందర్భాల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఫోటో జర్నలిస్టులు తమ విధులను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి మరింత కృషి జరగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఛాయాచిత్రాలు చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని అన్నారు. ఫోటో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను అతిథులు, జర్నలిస్టులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, కౌన్సిలర్ జగన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, టీజీవో జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్, జిల్లా ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు మహ్మద్ ఆరిఫ్, కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మురళీ, ఫోటో జర్నలిస్టులు పవన్, సాయి చంద్, కృష్ణ, సతీష్, సంతోష్, హరి, రాజ్‌కుమార్, చిరంజీవి తదితరులతో పాటు పలువురు జర్నలిస్టులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలు సోదరభావంతో మెలగాలి

### త్వరితగతిన కేసుల పరిష్కారమే లక్ష్యం

### రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారిని గౌరవించుకుంటూ సంతోషంగా జీవించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక అన్నారు. శనివారం మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్-కమ్-జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ.వీరయ్య, శారదాదేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, మందమర్రి కోర్టు ఇన్‌చార్జి జడ్జి కె.నిరోష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త సత్తయ్య తదితరులతో కలిసి హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మొక్కలు నాటి, మూడు మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నగేష్ భీమపాక మాట్లాడుతూ కోర్టు భవన ప్రారంభోత్సవాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పక్కవారిని గౌరవించాలని, సమాజంలో గొడవలు, కేసుల నమోదుకు మనలోని అహమే ప్రధాన కారణమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక్క క్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదన్నారు. మన ధర్మాలు, గ్రంథాలు కూడా ప్రజల్లో శాంతి లేకపోవడమే శాంతిభద్రతలకు విఘాతానికి ప్రధాన కారణమని చెబుతున్నాయని పేర్కొన్నారు. అందరూ సోదరభావంతో మెలగాలని, చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా స్నేహభావంతో జీవించాలని సూచించారు. న్యాయస్థానాల్లో కేసుల వాయిదా కాలాన్ని తగ్గించి, కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని న్యాయమూర్తులకు సూచించారు. ప్రజలు చైతన్యవంతంగా, శక్తివంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ చీకటిలో భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్న వారి శ్రమ ఎంతో గొప్పదని కొనియాడారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాల్లో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు అందుబాటులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని చెప్పారు. అంతకుముందు మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంటల్లో చిక్కుకొని ఇద్దరు మృతి

**మొదటి పేజీ తరువాయి...**

ఆపే ప్రయత్నం చేస్తున్న కూడా రసాయనాలు లీక్ అవుతుండడంతో బ్లాక్ మొత్తం పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో దాంతో పొగలు చుట్టుపక్కల గ్రామాలను అలుముకున్నాయి. రసాయనక వాయువుల ఘాటు దోతిగూడెం, అంతమ్మ గూడెం గ్రామాల వరకు వ్యాపించడంతో ప్రజలు శ్వాస ఆడక తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు వాపోయారు. కంపెనీ యాజమాన్యం సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు వరుసగా చోటుచేసుకుంటున్నాయని ప్రజలు వాపోతున్నారు.


**ఇద్దరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం**
**మరో కొంత మందికి తీవ్ర గాయాలు....**

హేజీలో ఫార్మా కంపెనీలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఘోరా అగ్నిప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది, అలాగే మరో 12 మందికి పైగా తీవ్రగాయాల పాలైనట్లు తెలుస్తుంది. తీవ్రంగా గాయపడిన వారికి వివిధ ఆస్పత్రులలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానికులు తెలుపుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... హేజీలో ఫార్మా కంపెనీలో శుక్రవారం రాత్రి నైట్ షిఫ్ట్ డ్యూటీలో "సి బ్లాక్ "లో సుమారు 18 నుంచి 20 మంది కార్మికులు విధులు నిర్వహించి ఉండవచ్చునని స్థానికులు తెలుపుతున్నారు. నైట్ షిఫ్ట్ డ్యూటీలో విధులు నిర్వహిస్తున్న వారిలో ఇద్దరు వ్యక్తులు మంటల్లో చిక్కుకొని తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్న హేజీలో ఫార్మా కంపెనీని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కంపెనీ గేటు ఎదుట ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కొంతమంది గేట్లు దాటుకుని లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. కంపెనీని మూసివేయాలంటూ నినాదాలు చేస్తూ కంపెనీ బయట తమ నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు నిరసన వ్యక్తం చేస్తున్న కొంతమందిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలిస్తుండగా స్థానికులు పోలీసుల వాహనాలకు అడ్డంగా నిలబడి ఆందోళన నిర్వహించారు.

# బీఎల్ఏలతో సమన్వయంతో ప్రతి ఓటును పకడ్బందీగా పరిశీలించాలి

### సర్ ఫేజ్-2పై కాంగ్రెస్ శ్రేణులకు కీలక అవగాహన, శిక్షణ

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామి రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రెండో దశ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఎలాంటి నష్టం జరగకుండా పకడ్బందీగా పనిచేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో సర్ ఫేజ్-2పై బూత్ లెవల్ ఏజెంట్లు , కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్ రెండో దశలో చేపట్టాల్సిన కార్యాచరణ, ఓటర్ల వివరాల పరిశీలన, బూత్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బీఎల్ఏలు-పార్టీ నాయకత్వం మధ్య సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ గోధ రెడ్డి ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా సర్ రెండో దశకు సంబంధించిన అంశాలను కూలంకషంగా వివరించారు. బీఎల్ఏలు తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించడం, అవసరమైన వివరాలను సేకరించడం, ఓటర్లతో సమన్వయం చేయడం, సమస్యలను గుర్తించి పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

# మహిళల స్వయం ఉపాధికి కొత్త బాట

### రూ.2 లక్షలతో పూజా సామగ్రి వ్యాపారం ప్రారంభం...

**లోకేశ్వరం, ఆగస్టు 22 (అక్షిత న్యూస్):** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారు.లోకేశ్వరం మండల కేంద్రం లోని వాసవి గ్రామ సమైక్య సంఘం ఆధ్వర్యంలో విజయలక్ష్మి, స్వయం సహాయక సంఘం సభ్యులు రూ. 2 లక్షలతో పూజా సామగ్రి తయారీ, విక్రయ వ్యాపారాన్ని శుక్రవారం ప్రారంభించారు. బ్యాంకు లింకేజీ ద్వారా పొందిన రుణంలో రూ. 2 లక్షలను వ్యాపార నిర్వహణకు వినియోగించారు. వసంత పంచమి సందర్భంగా పూజలకు అవసరమైన సామగ్రిని సిద్ధం చేసి విక్రయించారు.మహిళలు సమష్టిగా వ్యాపారం నిర్వహిస్తూ ఆదాయ మార్గాలను



మెరుగుపరుచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని పలువురు అభినందించారు. సంఘాల ద్వారా లభించే బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో వివిధ వ్యాపార కార్యకలాపాలు చేపడుతున్నట్లు విజయలక్ష్మి ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు రాధిక, తెలిపారు.పూజా సామగ్రి విక్రయానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వాసవి గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు పోసాని, వీవోఏ రాజ్‌కుమార్, విజయలక్ష్మి ఎస్‌హెచ్‌జీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# రంగారెడ్డి డిసిసి అధ్యక్ష పదవి రేసులో మర్రి నిరంజన్

**రంగారెడ్డి, అక్షిత బ్యూరో:** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల గ్రామానికి చెందిన మర్రి నిరంజన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం శనివారం రోజు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష నియామక పరిశీలకునిగ విచ్చేసిన కర్ణాటక ఎమ్మెల్సీ పీవీ మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తను విద్యార్థి దశలోనే ఉన్నప్పుడు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని, విద్యార్థి నాయకునిగా ఎదిగానని, ఆదిభట్ల యువకులు అందరూ పార్టీలకు అతీతంగా, తనను సర్పంచ్ గా గెలిపించారని, తను 23 సంవత్సరాల వయసులోనే సర్పంచిగా అయ్యానని అన్నారు.అప్పటినుండి తను



కాంగ్రెస్ పార్టీలో ఉండి, ఎంపీటీసీగా, ఎంపీపీగా, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్గా, టీపీసీసీ సభ్యునిగా అనేక పదవులు చేపట్టానని, ప్రత్యేకంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అనుచరునిగా ఉండి, కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ అనేక కార్యక్రమాలు చేపట్టాలని, ప్రత్యేకంగా యువతను ఆకర్షించడానికి నియోజకవర్గస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి ముఖ్య అతిథిగా వివిఎస్ లక్ష్మణ్ను ఆహ్వానించినానని, నియోజకవర్గంలో అందరూ నన్ను స్పోర్ట్స్ నాయకుడిగా పిలుస్తారని ఆయన అన్నారు. ప్రత్యేకంగా తను 365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఎదిగానని ఆయన అన్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని,కాంగ్రెస్ పార్టీ తను చేసిన కార్యక్రమాలను గుర్తించి తనకు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన కోరారు.

# అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తుకు ఆహ్వానం

### వరంగల్ చందా కాంతయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోశయ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:** సికేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోశయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ 1,బీకాం హెచ్ ఆర్ ఆపరేషన్స్,1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు, ఓసి, బిసి అభ్యర్థులు అయితే ఎం కామ్ పూర్తి చేసి 55 శాతం మార్కులతో ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు అయితే 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు ఎంపికలో పి హెచ్ డి, నెట్, సెట్ అర్హత బోధన అనుభవం కలిగిన వారికి తొలి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను 24 ఆగస్టు సాయంత్రం నాలుగు గంటల్లోగా అందజేయాలని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వారికి సమాచారం అందించి ఎంపిక ప్రక్రియ చేపడతామని తెలిపారు పూర్తి వివరాల కోసం సి కె ఎం కళాశాలను సంప్రదించగలరన్నారు.

# కొత్వాల్ రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డికి ఘన నివాళి

### కొత్తకోటలో ఘనంగా కొత్వాల్ జయంతి వేడుకలు

### కొత్వాల్ సేవలు నేటి యువత కు స్ఫూర్తిదాయకం




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ చౌరస్తాలో కొత్వాల్ రాజ బహుదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలను కొత్తకోట రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో వేముల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి నాయకులు మాట్లాడుతూ హైదరాబాదు నగర తొలి కొత్వాల్, విద్యాదాత ప్రాముఖ సామాజిక సేవకులు అని అయన సేవలు కొనియాడారు. నిజాం కాలపు కొత్వాల్ రాజ బహుదూర్ వెంకట్రాంరెడ్డి జీవిత విశేషాల గురించి సేవల గురించి కొత్వాల్ ఆశయాలను నేటి యువత స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయవలసిన అవసరం ఉంది అని వ్యక్తులు కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల రైతు కుటుంబాల నుంచి ఉన్నంత విద్య కోసం నగరాలకు వచ్చే పేద విద్యార్థులకు వసతి కల్పించడం ఎంతటి పెద్ద సమస్యను రాజబాబు వెంకట్రాం రెడ్డి ఆనాడే గుర్తించారు. ఆర్థిక ఇబ్బందుల్లో కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే గొప్ప సంకల్పంతో రెడ్డి హాస్టల్ లో నిర్మాణానికి ఆయన ఆనాడే శ్రీకారం చుట్టారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్వాల్ రాజా బుబహదూర్ వెంకట్రామ్ రెడ్డి జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సునీత పల్లవి, చెన్నకేశవరెడ్డి, మొద్దు హనుమంతు రెడ్డి, దాబా శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పి కృష్ణారెడ్డి, భరత్ భూషణ్, చంద్రశేఖర్ రెడ్డి, పెంటన్న యాదవ్,పి. మోహన్ రెడ్డి, బాబు రెడ్డి, గంగు బాల్ రెడ్డి, ఎం. బాలకృష్ణారెడ్డి,పి. నవీన్ రెడ్డి,పి. రాఘవేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గంగు మాధవరెడ్డి, మెగారెడ్డి, గాయత్రి శేఖర్ రెడ్డి, అమృత రెడ్డి, భానురెడ్డి, పాలెం రామచంద్రారెడ్డి, కొత్తూరు వెంకట్రాంరెడ్డి, నాగిరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రంగారెడ్డి, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 31న నాగర్ కర్నూల్ జిల్లా సదస్సు విజయవంతం చేయండి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ గారి ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందని డాక్టర్ అంబేద్కర్ అభయస్తం పథకం ద్వారా దళితులకు 12 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు దాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు పరిశుద్ధ కార్మికులకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి మాదిగ జిల్లా నాయకులు కాశిపాకుల రవికుమార్ కంబాలపల్లి కుమార్ వసంత కుమార్ చింటూ కృష్ణ ప్రసాద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## కలియుగ దైవం శ్రీ శ్రీ శ్రీ తిరుమలనాథుడిని దర్శించుకున్న మాజీ ఎం.పి.రావుల

### రాబోవు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో పర్యాటక పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

### మాజీ ఎం.పి. మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి





**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి మండలం పెద్దగూడెం శివారులోని తిరుమలయ్య గుట్ట మీద వెలసిన ఆరాధ్యదైవం తిరుమలనాతుణ్ణినీ మాజీ ఎం.పి రావుల.చంద్రశేఖర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించారు. శ్రావణ మాసం సందర్భంగా తిరుమలయ్య గుట్ట మీద అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి అని ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని పూజిస్తారని రావుల అన్నారు. రాబోవు కాలములో కె.సి.ఆర్ నాయకత్వములో నిరంజన్ రెడ్డి సహకారంతో తిరుమలయ్య గుట్టను పర్యాటక పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

**జాతరలో రావుల చంద్రశేఖరరెడ్డి సందడి**

జాతరలో వెలసిన మిఠాయి దుకాణాలలో స్వీట్ ఖరీదు చేసి తనతో పాటు వచ్చిన భక్తులకు,నాయకులకు పంచి ఆనందాన్ని, బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్,ఉంగ్లం. తిరుమల్,ధర్మా నాయక్,మాధవ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,బీచ్యనాయక్, కృష్ణా నాయక్,నాగరాజు నాయక్,యాదయ్య, కొత్తకోట.బాలయ్య, లక్ష్మణ్ గౌడ్ శివప్రసాద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ఐజేయు ఆధ్వర్యంలో

# మంత్రికి వినతి పత్రం

### సానుకూలంగా స్పందించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి



**జగిత్యాల అక్షిత ప్రతినిధి:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యం లో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం జగిత్యాలకు వచ్చిన మంత్రిని కలిసిన జర్నలిస్టు నాయకులు ఈ మేరకు మంత్రికి వినతిపత్రం అందజేసారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై నివేదిక తయారుచేసి వెంటనే తనకు పంపాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను ఆదేశించారు. అంతకుముందు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా జర్నలిస్టుల కు నివాస స్థలాలు ఇవ్వాలని మంత్రి పొంగిలేటికి వినతిపత్రం అందజేశారు. శాసనమండలి సభ్యుడు ఎల్ రమణ ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న జగిత్యాల జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు.

ఈ సందర్భంగా టీయూ డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు బెజ్జంకి సంపూర్ణచారి లు మాట్లాడుతూ

ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించే జర్నలిస్టులు సమాజంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. నిరంతరం ప్రజా సేవలో భాగస్వాములవుతున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. గత 30 సంవత్సరాలుగా జగిత్యాల పట్టణంలో పనిచేస్తున్న జర్నలిస్టుల కు ఇప్పటివరకు ప్రభుత్వపరంగా ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని గతంలో ఇళ్ల స్థలాల కోసం తాము ఉద్యమాలు కూడా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, యూనియన్ నాయకులు గడ్డల హరికృష్ణ, చంద్రశేఖర్, సీనియర్ జర్నలిస్టులు మదన్ మోహన్, అంజయ్య, ఆనంద్ తదితరులున్నారు.

## రైతుల పక్షాన పోరాటం చేస్తాం..

### భూభారతి పేరుతో రైతుల భూములను హరించే ప్రయత్నం సహించేది లేదు

### ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి పేరుతో రైతుల భూములను హరించే ప్రయత్నం చేస్తోందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంలోని 22ఏ కింద అమాయక రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పట్టా భూముల్లో సాగు చేసుకుంటున్న రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చడం వెనుక కాంగ్రెస్ పార్టీ కుట్ర దాగి ఉందని ఆరోపించారు.అవినీతి, అక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా మారిందని విమర్శించారు. పట్టణాల్లో భూకబ్జాలకు పాల్పడుతున్న ప్రభుత్వం, పల్లెల్లో ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న రైతుల భూములపై కూడా కన్నేసిందని ఆరోపించారు. అక్రమ వసూళ్ల కోసమే 22ఏ నిబంధనను తీసుకొచ్చారని విమర్శించారు.పారదర్శక పాలన అందిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని అన్నారు. అర్హులైన రైతుల భూములను 10 రోజుల్లోగా నిషేధిత జాబితా నుంచి తొలగించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. భూభారతి చట్టం చివరకు ‘భూ స్వాహా చట్టం’గా మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ అలీ బిన్ హైమద్, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్లు వెంకన్న, బాలకృష్ణ, సలాం, నాయకులు గంధం శ్రీనివాస్, గుండా శ్యామ్, జీవన్, అన్సార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## 9వ తరగతి నుండే 10వ తరగతి పరీక్షలకు పటిష్టంగా సన్నద్ధం కావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుండే 10వ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. శనివారం జిల్లాలోని తిర్యాణి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, అభ్యసన సామర్థ్యాలు, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 9వ తరగతి నుంచే విద్యార్థులు తమ విద్యా పునాదిని బలోపేతం చేసుకోవాలని, 10వ తరగతి పరీక్షలకు ముందుగానే సన్నద్ధం కావాలని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ, ఇంటి వద్ద కూడా పాఠ్యాంశాలను సాధన చేయాలని తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన “విద్యా ప్లస్” కార్యక్రమంపై వివరించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. పిల్లల విద్యా ప్రగతిని తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని, విద్యార్థులపై అధిక ఒత్తిడి లేకుండా వారి ఆసక్తులు, సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా గ్రేటర్ వరంగల్ ప్రధాన రోడ్లు

### ప్రైవేట్ అవసరాలకు తప్వి వదిలేసిన ఫైబర్ యాజమాన్యాలు, పట్టింపు లేని పనులు చేయించాల్సిన అధికారులు

### రాజకీయ అవసరాలతో ప్రజలను గాలికి వదిలేసిన పాలకులు

### ప్రజా సంక్షేమం వదిలేసి రాజకీయ సప్రయోజనాలే ఎజెండాగా ముందుకు సాగుతున్న తూర్పు రాజకీయాలు




**వరంగల్, అక్షిత బ్యూరో:** గుంతల మయంగా మారిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రోడ్లు, ముఖ్యంగా వరంగల్ తూర్పు ప్రాంతం ఎంజీఎం దగ్గర నుంచి మొదలుపెడితే పోచమ్మ మైదాన్ కాశీబుగ్గ శివనగర్ ఉర్సు కరీమాబాద రంగసాయిపేట్ లేబర్ కాలనీ దేశాయిపేట, తదితర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా వాటర్ లీకేజీలు, కేబుల్ వైర్లు అండర్ గ్రౌండ్ నుంచి కనెక్షన్ ఇవ్వడం కోసం తవ్వి వదిలేసిన పరిస్థితులు.



రోడ్లు తవ్వి రోజులు నెలలు గడుస్తున్న పట్టించుకోని పాలకులు రోడ్డు తవ్వినటువంటి వారిచేత పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించక గాలికి వదిలేసిన అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్న నగరపాలకు ఎంజీఎం నుంచి నర్సంపేట రోడ్డు వరకు తవ్విన కేబుల్ వైర్ల నిర్మాణం తవ్వకాలు ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయలేదు వాటిని పర్యవేక్షించాల్సిన నగరపాలక సంస్థ అధికారులు ఇన్ని రోజులు గడుస్తున్న వాటిని మరమ్మత్తులు చేయించే ప్రైవేటు వ్యక్తులచేత పనులు చేయించకపోవడం వల్ల తవ్వి వదిలేసిన గుంటల్లో ప్రజలు ప్రధాన రహదారిపై వాహనాలు పాదాచారులు నడవలేక బొందలో పడుతూ ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు.

నీటి లీకేజీలు నగరంలో అనేక చోట్ల ఉన్నప్పటికీ గ్రేటర్ వరంగల్ అధికారులు పట్టించుకోవడం లేదు దేశాయిపేట ప్రాంతంలో నెహ్రూ మెమోరియల్ పాఠశాల ముందు అలాగే నగరంలోని అనేక చోట్ల నీటి లీకేజీలు ప్రధాన రహదారిపై నెలల తరబడి కనిపిస్తున్న వాటిని మరమ్మత్తు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారు.

అనేక చోట్ల రోడ్ల మరమ్మత్తు పేరిట కల్వర్టు మరమ్మతు పేరిట రోజుల తరబడి పనులు చేస్తున్న నత్తనడక పనులు నడుస్తున్నాయి వాటికి పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారు. పనుల నాణ్యతలో క్వాలిటీ కంట్రోల్ పరిశీలించడంలో అధికారులు పూర్తిగా విఫల మయ్యారు. ప్రధాన రహదారులు చేపడుతున్నటు వంటి గుత్తేదారులు వాటికి తగ్గట్టుగా నాణ్యత ప్రమాణాలు పాటించడంలో ఎక్కడ ప్రమాణాలు పాటించడం లేదని క్వాలిటీ కంట్రోల్ పరిశీలించా ల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడం వలన ప్రజాధనాన్ని వృధా చేసేందుకు పాలకులు గుత్తేదారుల పక్షాన నిలుస్తున్నట్లు కనిపిస్తుందని ప్రజలకు అందాల్సిన సేవలు అందించవలసిన పాలకులు వారి రాజకీయ ప్రాధాన్యతలు కారణంగా అభివృద్ధి సంక్షేమం క్వాలిటీ కంట్రోల్ పరిశీలించడంలో విఫలమవుతుండడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

### ఓటర్లు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయాలు

### ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన అవసరం

### పేరు, వివరాలు పరిశీలించుకోవాలి

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** ఓటర్ల జాబితా నిరంతరం నవీకరించే సాధారణ ప్రక్రియను ఎస్ఎస్ఆర్ అంటారు. ఇందులో కొత్తగా అర్హత పొందిన ఓటర్లను చేర్చడం, మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను తొలగించడం, పేరు--చిరునామా తదితర వివరాల్లో తప్పులను సరిచేయడం జరుగుతుంది. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియ మరింత విస్తృతమైనది. ప్రస్తుత ఓటర్ల వివరాలను గతంలో నిర్వహించిన ఓటర్ల జాబితాతో సరిపోల్చి, ఇంటింటి స్థాయిలో వివరాలను పరిశీలించి ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితంగా రూపొందించే ప్రక్రియ ఇది. తెలంగాణలో ప్రస్తుత ఎస్ఐఆర్ ప్రక్రియలో 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చారు.

**మ్యాప్డ్, అన్‌మ్యాప్డ్, అనామలీస్, ఏ ఎస్ డి డి అంటే?**

**మ్యాప్డ్ ఓటర్లు:** ప్రస్తుత ఓటరు వివరాలను 2002 నాటి ఎస్ఐఆర్ జాబితాలోని సంబంధిత వివరాలతో అనుసంధానం చేయగలిగిన వారు.

**అన్‌మ్యాప్డ్ ఓటర్లు:** ప్రస్తుత వివరాలను గత జాబితాలోని సంబంధిత వివరాలతో అనుసంధానం చేయడం సాధ్యం కాని వారు.

**అనామలీస్:** వివరాలు మ్యాప్ అయినప్పటికీ పేరు, వయస్సు, ఇంటిపేరు, కుటుంబ సంబంధాలు లేదా ఇతర వివరాల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించిన నమోదులు.

**ఏ ఎస్ డి డి:** ఆబ్సెంట్ , షిఫ్టెడ్ , డెడ్ , డూప్లికేట్ --- గైర్హాజరు, వేరే ప్రాంతానికి మారిన, మరణించిన లేదా డూప్లికేట్‌గా గుర్తించిన నమోదులు.



**ఓటర్లు తప్పనిసరిగా గమనించాల్సిన అంశాలు**

అన్‌మ్యాప్డ్ లేదా అనామలీగా గుర్తించబడిన ఓటర్లు కూడా ముసాయిదా జాబితాలో ఉండవచ్చు. ఎన్నికల అధికారులు నోటీసులు జారీ చేస్తే, వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశిత గడువులో స్పందించి అవసరమైన పత్రాలను సమర్పించాలి.

పత్రాల పరిశీలన అనంతరం ఓటరు అర్హత నిర్ధారణ అయితే పేరు తుది జాబితాలో కొనసాగుతుంది. అర్హత నిర్ధారణ కాకపోతే నిబంధనల ప్రకారం పేరు తొలగించే అవకాశం ఉంటుంది.

**ప్రతి ఓటరూ ఇప్పుడు ఏం చేయాలి?**

1. ముందుగా మీ పేరు ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించాలి.

2. పేరు ఉంటే పేరు, వయస్సు, చిరునామా, కుటుంబ సంబంధాలు తదితర వివరాలను పరిశీలించాలి. తప్పులు ఉంటే ఫారం--8 ద్వారా సవరణకు దరఖాస్తు చేయాలి.

3. ముసాయిదా జాబితాలో పేరు లేకపోయినా అర్హత కలిగిన ఓటరైతే ఫారం--6 ద్వారా కొత్తగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలి.

4. అన్‌మ్యాప్డ్ లేదా అనామలీగా గుర్తించబడిన వారికి నోటీసు వస్తే, అందులో సూచించిన విధంగా అవసరమైన పత్రాలు సమర్పించి వివరణ ఇవ్వాలి.

**ముసాయిదా జాబితా చివరిది కాదు**

ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా తుది జాబితా కాదు. ముసాయిదా అనంతరం క్లెయిమ్స్, ఆబ్జెక్షన్స్, నోటీసులు, విచారణలు, పత్రాల పరిశీలన తదితర ప్రక్రియలు పూర్తయిన తర్వాత తుది ఓటర్ల జాబితా రూపొందుతుంది. కాబట్టి ఓటర్లు భయపడాల్సిన అవసరం లేదు.. అదే సమయంలో నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును కాపాడుకునేందుకు జాబితాలో తన వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలి.

## స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ

### అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్



**పాలకుర్తి,అక్షిత ప్రతినిధి:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని టెంపుల్ కాలనీ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో శ్రీరామ్ ఫైనాన్స్ ఉద్యోగిగా పని చేస్తున్నా అజ్జురి రజిత జన్మదినం సందర్భంగా శనివారం అమ్మచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ చైర్మన్ శ్రీకాంత్ మాట్లాడుతూ..పాఠశాల దశ నుండే విద్యార్థులు రోజువారీ పనులను నిర్దేశించుకోవాలని,డైరీ రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.ట్రస్ట్ సభ్యులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి అశోక్, అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి,ట్రస్ట్ ప్రతినిధులు రఘుపతి,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,పుట్ట సంపత్,అష్రఫ్ సుల్తానా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైజంప్‌లో స్వర్ణ పతకం సాధించిన వరుణ్ సాయి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక




**చిలుకూరు, ఆగస్టు22 (అక్షిత న్యూస్):** చిలుకూరు పాఠశాలకు చెందిన 7వ తరగతి-బి విద్యార్థి యు. వరుణ్ సాయి అండర్-14 విభాగంలో హైజంప్‌లో స్వర్ణ పతకం సాధించి ప్రతిభను చాటాడు. 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ (బాలురు & బాలికలు) -- సౌత్ జోన్ పోటీలకు సంబంధించిన జిల్లా స్థాయి ఎంపికల్లో వరుణ్ సాయి అద్భుత ప్రతిభ కనబరిచి హైజంప్‌లో ప్రథమ స్థానాన్ని సాధించాడు. ఈ విజయంతో యు. వరుణ్ సాయి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సూర్యాపేట జిల్లా తరఫున ఎంపికయ్యాడు.విద్యార్థి సాధించిన ఈ ఘన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వీరయ్య, ఏటీపీ బ్రహ్మచారి, పీఈటీలు రాజ్ కుమార్, మట్టయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## బీచుపల్లి ఆంజనేయస్వామి దర్శనం చేసుకున్న మాజీ ఎం.పి రావుల



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** శ్రావణ మాసం సందర్భంగా మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి తన ఇష్టదైవం బీచుపల్లి ఆంజనేయస్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రావుల చంద్రశేఖర్ రెడ్డిని అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి శేషావస్త్రం బహూకరించి సన్మానించారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ అత్యంత మహిమాన్విత క్షేత్రం బీచుపల్లి పుణ్యక్షేత్రం అని ఆంజనేయస్వామి తన ఇష్టదైవం అని ప్రజలు సుభిక్షంగా, సౌభాగ్యంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని స్వామి వారిని ప్రార్థించానని అన్నారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాజీ జెడ్.పి.టి.సి. కర్రిస్వామి,ఎం.రాజశేఖర్,సాయిప్రసాద్,గోపిబాబు,డాక్టర్.ఆనంద్, అలిపీర్, సీతారాం. వెంకటేశ్వర్లు,వడ్డే.రమేష్.టి. ఎన్. ఎల్లారెడ్డి, సందీప్,మాజీ సర్పంచ్ యాదయ్య, కొత్తకోట. బాలయ్య,లక్ష్మణ్ గౌడ్,శివప్రసాద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి చేసే ఓటు అడుగుతా..

ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి.. పచ్చదనాన్ని పెంచాలి

త్వరలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

రూ.530 కోట్లతో నగరంలో శాశ్వత నీటి సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 49వ డివిజన్‌లో లెక్చరర్స్ కాలనీ, సాయి బృందావన్ కాలనీలలో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని, గ్రేటర్ వరంగల్ కమిషనర్ వెంకన్నతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత రెండున్నరేళ్లలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గతంలో ఒక డివిజన్‌కు రూ.50 లక్షలు కేటాయించడం గొప్పగా చెప్పుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఒక్కో డివిజన్‌కు రూ.10 కోట్ల నుంచి రూ.12 కోట్ల వరకు అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని వివరించారు.



వరంగల్ నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకురావడం తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన మేరకు నగరానికి భారీ వ్యయంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు మంజూరైందని, ప్రస్తుతం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

వరంగల్ నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.530 కోట్లతో చేపడుతున్న పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే తెలిపారు. నగర ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

వనమహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ముఖ్యమన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దాని బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆపదలో అండగా నిలిచిన బిఆర్ఆర్ ఫౌండేషన్



**రంగారెడ్డి అక్షిత బ్యూరో:** బూడిద రామ్ రెడ్డి ఫౌండేషన్ ( బి ఆర్ ఆర్ ఫౌండేషన్) చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా, ఆహార రూపంలో అండగా నిలుస్తోంది. అనారోగ్యంతో లేదా ఆపదలో మరణించిన పేద కుటుంబాలను పరామర్శించి, దినకర్మల కార్యక్రమాలకు అవసరమైన బియ్యం, సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటోంది. అదేవిధంగా శనివారం రోజు కాగజ్ ఘట్ గ్రామ వాసి యారా జంగయ్య (భద్రాచలం) ఇటీవల మృతి చెందడం ఎంతో బాధాకరం. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి, కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పిల్లలకు ఎడ్యుకేషన్ పరంగా బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ముందుంటుందని తెలియజేశారు వ్యక్తిగతంగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయినప్పటికీ, తన టీమ్ సభ్యులను పంపించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం వారి మానవత్వానికి, సేవా భావానికి నిదర్శనం. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం... అదే నిజమైన మానవత్వం. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పున్నం రాము, చందు, మడుపు గోపాల్ అశ్వాల బాలరాజు, ఎండి షాకీర్, మహేష్, కాగజ్ గట్ గ్రామ వార్డ్ సభ్యులు సయ్యద్ ఇర్ఫాన్, సయ్యద్ రిజ్వాన్, నవాజ్, అంజిరెడ్డి, పూజారి రవి, యాట రాజు చక్రపాణి వంగల శ్రీకాంత్, వంశీ, భాను ఇర్ఫాన్, పూజారి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ 62వ డివిజన్ అధ్యక్షునిగా పాలడుగుల ఆంజనేయులు నియామకం



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ 62వ డివిజన్ అధ్యక్షునిగా పాలడుగుల ఆంజనేయులును జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా పాలడుగుల ఆంజనేయులు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డికి హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి, క్షేత్రస్థాయి నుండి సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి అంకితభావంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎస్ఐఆర్ రెండో దశ అవగాహన సమావేశం



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ శామీర్ పేట్ డివిజన్ తూంకుంట కార్యాలయంలో ఏఇఆర్ఓ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఎస్ఐఆర్ రెండో దశకు సంబంధించిన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సూపర్ వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు, సంబంధిత సిబ్బంది హాజరయ్యారు. ఎస్ఐఆర్ రెండో దశ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తీసుకొని, ఎన్నికల జాబితాలకు సంబంధించిన విధులను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని మధుసూదన్ రెడ్డి సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, సూపర్ వైజర్లు జాన్, రజిత, రూపా తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వయస్సుల వారికి ఫిజికల్ లిటరసీని అందించడమే లక్ష్యం

యువతతో పాటు చిన్నారులు, వృద్ధులు కూడా శారీరక చైతన్యాన్ని పెంపొందించుకోవాలి

వైస్ ఛాన్సలర్ డాక్టర్ కిషోర్ గోపీనాథన్




**రంగారెడ్డి అక్షిత బ్యూరో:** తెలంగాణలో అన్ని వయస్సుల ప్రజలకు 100 శాతం ఫిజికల్ లిటరసీ అందించడమే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ తెలిపారు.

జిల్లా స్థాయిలో ఫిజికల్ లిటరసీ కార్యక్రమం అమలుపై యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో, ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ సహకారంతో శనివారం రాష్ట్ర స్థాయి వర్చువల్ ఓరియంటేషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ మాట్లాడుతూ ఫిజికల్ లిటరసీ అనేది కేవలం యువత క్రీడల్లో పాల్గొనేందుకు మాత్రమే ఉద్దేశించినది కాదని, చిన్నారులు, యువత, వృద్ధులు సహా అన్ని వయస్సుల వారు శారీరక చైతన్యాన్ని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకునేలా చేయడమే యూనివర్సిటీ లక్ష్యమని తెలిపారు.

ఆధునిక క్రీడలతో పాటు గ్రామస్థాయిలో సాంప్రదాయ క్రీడలను కూడా ప్రోత్సహించి, ప్రజల్లో శారీరక చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఫిజికల్ లిటరసీని అంతర్జాతీయ స్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్‌తో యూనివర్సిటీ భాగస్వామ్యం చేసుకుందని తెలిపారు.

ప్రతి జిల్లాలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారులు సమన్వయంతో అన్ని వయస్సుల ప్రజలకు ఫిజికల్ లిటరసీని చేరువ చేసేలా కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని వైస్ ఛాన్సలర్ సూచించారు. జిల్లా స్థాయి ఫిజికల్ లిటరసీ కోఆర్డినేటర్లు కీలక పాత్ర పోషిస్తూ జిల్లా కలెక్టర్, సామాజిక ప్రభావశీలులు, వివిధ ప్రచార కార్యక్రమాలతో సమన్వయం చేసుకోవాలని, అవసరమైన డేటాబేస్‌ను రూపొందించుకుని వనరుల వ్యక్తులుగా వ్యవహరించాలని తెలిపారు.

ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ గవర్నెన్స్ & హెచ్ఆర్ ప్రతినిధి అమిత్ మాలిక్ మాట్లాడుతూ ఇప్పటివరకు 50 దేశాల్లో ఫిజికల్ లిటరసీ కార్యక్రమాన్ని స్వీకరించినట్లు తెలిపారు. ఫిజికల్ లిటరసీ అనేది శరీరం, మనస్సు, హృదయం సమన్వయంతో కూడిన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ మూడు అంశాలే ప్రతి వ్యక్తి ఫిజికల్ లిటరసీ ప్రయాణానికి పునాదులని వివరించారు.

ఫిజికల్ లిటరసీ అనేది కేవలం యువతకు సంబంధించిన క్రీడా కార్యకలాపం కాదని, అన్ని వయస్సుల వారు ప్రతిరోజూ చురుకుగా ఉండి తమ శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన జీవన విధానమని అమిత్ మాలిక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి, శ్రీమతి ఎస్. స్వర్ణలత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి. శాంతి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మదర్సా అధ్యాపకుల అనుభవ రాహిత్యమా?
# నిర్వాహకుల మూర్ఖత్వమా?

**సత్తుపల్లి దారుల్ ఉలూమ్ మహమ్మదీయ ధార్మిక పాఠశాల అభివృద్ధి ఏది?**

**పేద ముస్లిం విద్యార్థుల ప్రయోజనాల కంటే సిబ్బంది నిర్వాహకుల ప్రయోజనాలకే ప్రాధాన్యం**


**కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఇస్లామిక్ ధార్మిక విద్యా ప్రమాణాలు అధోగతి**

**మైనారిటీ రాజకీయ నాయకుల మితిమీరిన జోక్యమే పెను శాపం!**

**పేరెంట్స్ మీటింగ్, యాన్యువల్ డే నిర్వహించలేని దుస్థితి!**

**అధికారులు మరియు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని డిమాండ్**





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలోని స్థానిక దారుల్ ఉలూమ్ మహమ్మదీయ ధార్మిక ఇస్లామిక్ పాఠశాలకు గత 35 ఏళ్ల క్రితంఅప్పటి టిడిపి ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగింది. మదర్సాలో పేద ముస్లిం పిల్లల కోసం ఉచితంగా హాస్టల్ వసతి కల్పించి ధార్మిక విద్యా బోధన చేయాలనే సదుద్దేశంతో సత్తుపల్లి నియోజకవర్గంలోని ముస్లింలు ఇచ్చే విరాళాలే ఈ మదర్సా నిర్వాహణ కోసం ఖర్చు చేయడం జరుగుతుంది. దీని నిర్వహణ కోసం ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు రావు. అయినా సరే ఈ ప్రాంత ముస్లింలు ఇస్లామిక్ ధార్మిక విద్య కోసం తమ సంపాదనలో కొంత మొత్తాన్ని మదర్సాలో ధార్మిక విద్య అభ్యసించే పేద ముస్లిం విద్యార్థుల కోసం విరాళంగా ఇస్తూ వస్తున్నారు.

కానీ దశాబ్దాలుగా ప్రజలు కోట్లాది రూపాయలు విరాళాలుగా ఇస్తున్నప్పటికీ పర్యవేక్షణా లోపమో, అధ్యాపకుల అనుభవ రాహిత్యమో లేక నిర్వాహకుల మూర్ఖత్వమో మదర్సా దారుల్ ఉలూమ్ మహమ్మదీయ అరబిక్ పాఠశాలలో విద్యార్థుల ధార్మిక విద్యాప్రగతి శూన్యం. ప్రతి సంవత్సరం మదర్సా పేరుతో వసూలైన విరాళాలు, ఖర్చులు వివరాలు సత్తుపల్లి జామే మసీదు నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తారు. 21 వ తేదీ శుక్రవారం రోజు మదర్సా దారుల్ ఉలూమ్ మహమ్మదీయ జమా ఖర్చులు నోటీసు బోర్డులో పెట్టారు. కానీ విద్యార్థులు ధార్మిక విద్యలో ఎంత పురోగతి సాధించారు? ఎందరు పట్టాలు పొందారు? ఎంతమంది పిల్లలు ఉన్నారు ?అనేది మాత్రం చూపరు. ఎవరి కమీషన్లు వారు లక్షల్లో తీసుకుంటూ ఎవరి జీతాలు వారు తీసుకుంటూ ఒక్క పైసా తగ్గకుండా తమ స్వార్థ ప్రయోజనాలు చూసుకుంటూ మదర్సాలోని పేద విద్యార్థులకు ఎటువంటి విద్యా బోధన లేకుండా దశాబ్దాల కాలాన్ని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒకే కుటుంబ ప్రయోజనం కోసం మొత్తం విద్యార్థుల భవిష్యత్తు ను నాశనం చేస్తున్నారని సత్తుపల్లి పట్టణంలోని ముస్లింలు చెబుతున్నారు. ఎక్కడైనా మదర్సాలోని పిల్లలు ఎంతమంది ఉన్నారు? ఎంతవరకు విద్యాప్రగతి ఉంది? అని ప్రశ్నిస్తే వారిని బెదిరించడం, భౌతికదాడులకు దిగడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారు. రాజకీయ పార్టీలకు చెందిన కొందరు మైనార్టీ నాయకులే మదర్సా నిర్వాహకులను తమ చెప్పు చేతల్లో పెట్టుకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మదర్సాకు నిర్వహణ కమిటీ ఉన్నప్పటికీ రెండు గ్రూపులుగా విడిపోయి మదర్సా అసలు ప్రయోజనాలు దెబ్బ తీస్తున్నారు. ఎవరి పర్యవేక్షణ లేకపోవడమే అవకాశం గా తీసుకుని స్వార్థం కోసం వాడుకుంటూ ఉన్నారు. ఈ మదర్సా ఏర్పడిన తర్వాత ఖమ్మం ఉమ్మడి జిల్లా తో పాటు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నో ఇస్లామిక్ ధార్మిక పాఠశాలలు ఏర్పాటు చేయబడి గణనీయమైన స్థాయిలో విద్యార్థులను ధార్మిక విద్యలో ప్రగతి పథం వైపు తీసుకువెళ్లడం జరిగింది. ఈ మదర్సాలో పేరెంట్స్ మీటింగ్ (తల్లిదండ్రుల సమావేశం)గానీ యాన్యువల్ డే (వార్షికోత్సవం,దస్తర్ బందీ)గానీ నిర్వహించిన దాఖలాలు లేవు. బాలుర విద్యా ప్రగతే అంతంతమాత్రమే అంటే బాలికలకు కూడా విద్యా బోధన అంటూ ప్రారంభించారు. కానీ ఏదీ కూడా ఆశించిన స్థాయిలో జరగడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ముస్లిం మసీదు కమిటీ సభ్యులు చొరవ తీసుకుని కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా కాకుండా ముస్లిం పేద పిల్లలకు ఇస్లామిక్ ధార్మిక విద్యతో పాటు ఇంగ్లీష్ మీడియం లో బోధన ఇప్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని ముస్లిం ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మార్పీఎస్- ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహాజన సోషలిస్టు పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు, తిరుమలగిరి మండల ఇన్చార్జి యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఉద్యమం కొనసాగించామని తెలిపారు. దండోరా ఉద్యమ పోరాటం ద్వారా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్లతో పాటు దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ పథకం సాధించడంలో ఉద్యమం కీలక పాత్ర పోషించిందన్నారు.

ఆర్థిక, రాజకీయ సమానత్వం, సామాజిక సమానత్వం, వివక్షతలేని సమసమాజ స్థాపన లక్ష్యంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పీడిత వర్గాలతో పాటు సబ్బండ వర్గాల ప్రజలను ఏకం చేసేందుకు గ్రామ, మండల స్థాయిలో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకులు సూచించారు. ఈ యొక్క సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు కందుకూరు శ్రీను మాదిగ,విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల వెంకన్న ఎమ్మార్పీఎస్ డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు కందుకూరు రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ డప్పు కళాకారుల సంఘం నాయకులు కొమ్ము సోమన్న, మామిడాల మాజీ సర్పంచ్ దంతాలపల్లి యాకన్న,ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల సీనియర్ నాయకులు దంతాలపల్లి సోమన్న,కొమ్ము ఎల్లయ్య బోడ సోమయ్య కందుకూరి మహేష్, జేరిపోతుల శ్రీకాంత్, పల్లెర్ల సురేష్, కొమ్ము వెంకట్,కొమ్ము చిరంజీవి,వేముల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామం కర్కాస్ తండా వాస్తవ్యులు సభవాట్ జంకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం నాడు ఉదయం మృతి చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000వేల రూపాయలు మాజీ మండల అధ్యక్షులు డోకరి ప్రభాకర్ రెడ్డి 3000 వేల రూపాయలు మొత్తం 7000/- వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపాల్ నాయక్, రాజేందర్ నాయక్,రాజు నాయక్, సంతోష్నాయక్ , నర్సానాయక్ ఛత్రునాయక్,మరియు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన లేదు..
# కొట్లాటలే ఉన్నాయి

**బీఆర్ ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్**

**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన కంటే కొట్లాటలే ఎక్కువగా ఉన్నాయని బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ప్రజలను పూర్తిగా గాలికొదిలేసిందన్నారు.

ప్రభుత్వం అంటే ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలికానీ, కానీ నేడు కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నుండి మంత్రులు,ఎమ్మెల్యేల వరకు ప్రజా సంక్షేమాన్ని, పాలనలను గాలికి వదిలేసి ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారని అరిపించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజా సమస్యలు కనిపించటం లేదా అని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఏమైందన్నారు. వేలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు, 6 గ్యారెంటీలు, నియోజకవర్గాల అభివృద్ధి ఏమైందని ప్రశ్నించారు.

వీటిపై ఏ ఒక్క మంత్రికి, ఎమ్మెల్యేలకి చిత్తశుద్ధి లేదన్నారు. వాళ్ళ దృష్టి అంతా కుర్చీల మీద, కమిషన్ల మీదనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటల వల్ల తెలంగాణ రాష్ట్ర పరిపాలన పూర్తిగా స్తంభించిపోయిందన్నారు.

కాంగ్రెస్ నాయకుల అంతర్గత కుమ్ములాటలు ఆపి, ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలన్నారు. లేకపోతే ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలనను




బిఆర్ఎస్వి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని,రానున్న రోజుల్లో విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి మునుగోడు ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, కార్యదర్శి గుమ్మల ప్రవీణ్ కుమార్, ముటుకులోజు రాఘవ, పిల్లల మరి సాయి, గంగాదేవి శివ పానుగోతు తరుణ్ నాయక్, గట్టు హరి సుందర్, అరుణ్, ఎండి అత్తు, శమల చింటూ పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

### ప్రాణహిత జలాలను వినియోగించాలి..
### కన్నెపల్లి వద్ద కాపర్ డ్యాం నిర్మించాలి



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యతపై సీడబ్ల్యూసీ కమిషన్ ఇచ్చిన నివేదికపై ఆయన స్పందించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క బ్లాక్ మాత్రమే కుంగిపోయిందని జీవన్ రెడ్డి తెలిపారు. కేంద్ర జలవిద్యుత్ పరిశోధనా సంస్థ పరిశీలనలో ఏడో బ్లాక్ నాణ్యతపై మాత్రమే ప్రశ్నలు తలెత్తాయని, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు బాగున్నాయని పేర్కొన్నారని ఆయన అన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద వృథాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణ రైతాంగానికి ప్రాణహిత నది ప్రధాన ఆధారమని, రైతుల పంటలను కాపాడేందుకు కన్నెపల్లి కింద కాపర్ డ్యాం నిర్మించాలని కోరారు. ప్రాణహిత నదిలో వృథాగా పోతున్న నీటిని వినియోగంలోకి తీసుకువచ్చి ఉత్తర తెలంగాణ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని సూచించారు. ప్రభుత్వం సాగునీటి సమస్యపై మాత్రమే కాకుండా భవిష్యత్తులో తలెత్తే తాగునీటి సమస్యపైనా దృష్టి సారించాలని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని జీవన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతాంగ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.

రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైతే బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ బాట పడుతుందని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాణహిత జలాలను సద్వినియోగం చేసుకునే విషయంలో ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి గూడూరి ప్రవీణ్ మ్యాన రవి గజ బింకర్ రాజన్న అడిచర్ల సాయి కృష్ణ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్, మంచిర్యాల మండలాల తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామోలీస్ ను పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను చేపట్టాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ధ్రువపత్రాల సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిర్ణీత సమయంలోగా జారీ చేయాలని తెలిపారు. సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులను అనుసరించి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ వ్యవహారాలను త్వరితగతిన పరిష్కరించి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు రెవెన్యూ సంబంధిత పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డు తీసుకోవాలి

### సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** భవన నిర్మాణంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డులను తీసుకోవాలని సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ సూచించారు. సీఐటీయూ అనుబంధ యూనియన్ బిసిడబ్ల్యు యూనియన్ ఆధ్వర్యంలో అడ్డ మీద పనిచేస్తున్న లేబర్లకు లేబర్ కార్డుల దరఖాస్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ లేబర్ కార్డులను అందరూ తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ లేబర్ కార్డుల వల్ల కార్మికునికి ఏదైనా ప్రమాదం జరిగిన, లేక ప్రమాదవశాస్తూ మరణించిన వ్యక్తికీ 10లక్షలు లేబర్ డిపార్ట్మెంట్ నుంచి ఆర్థిక సహాయం అందుతుందని తెలియజేశారు. సహజ మరణానికి 2లక్షలు, కార్డు తీసుకున్న కార్మికుని కూతురు పెళ్లికి 30వేల ఆర్థిక సహాయం, వాళ్ళ పిల్లలు డెలివరీ అయినప్పుడు ఆర్థిక సహాయము 30వేలు ఈ కార్డు తీసుకున్న ప్రతి ఒక్కరికి వర్తిస్తుందన్నారు. అంగ వైఖల్యం చెందితే 50వేల రూపాయలు వస్తాయని, కాబట్టి ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని భవన నిర్మాణంలో పని చేసే ప్రతి కార్మికునికి సిఐటియు విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసిడబ్ల్యూ యూనియన్ జిల్లా నాయకులు అశోక్, మండల నాయకులు ఎన్ కృష్ణ, జి శ్రీను, స్వామి, విహెచ్ కృష్ణ, ఎల్లం, ఎల్లయ్య, అస్తరమ్మా, రజిని, సుతారి గూడా శ్రీను, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా షేక్ బాజీ బాబా నియామకం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా షేక్ బాజీ బాబా నియమితులయ్యారు.

ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ మహమ్మద్ షకీల్ హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో షేక్ బాజీ బాబాకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ మహమ్మద్ షకిల్ మాట్లాడుతూ పార్టీ సమావేశాలు అదేవిధంగా పార్టీ అభివృద్ధి కోసం మీడియా సమావేశాలు ప్రజా సమస్యలపై గొంతుకగా అధికార ప్రతినిధిగా బాజీ బాబాలు నియమించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా తనపై పెద్ద ఎత్తున బాధ్యతను అందజేసిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జాతీయ అధ్యక్షుడు ఖాదర్ మోయుద్దిన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేరళ మంత్రివ కునాల్ కుట్టి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర కమిటీ వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారి పక్షాన నిలబడి తన గొంతుకను వినిపిస్తానని పార్టీ అభివృద్ధి కోసం పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో పార్టీని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

దేశవ్యాప్తంగా ఐదుగురు ఎంపీలు 26 మంది ఎమ్మెల్యేలు తమిళనాడు కేరళ రెండు రాష్ట్రాలలో ప్రభుత్వంలో భాగస్వాములుగా తమ పార్టీ ఉందని పార్టీ కోసం నిరంతరం పార్లమెంట్లో ప్రశ్నించే తమ ఎంపీలు ఉన్నారని ఇలాంటి పెద్ద పార్టీలో తాను పనిచేయటం చాలా గర్వంగా ఉందని పార్టీ ఇచ్చిన ఏ బాధ్యతను అయినా క్రమశిక్షణతో నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## పేదల పెన్నిధి సురవరం సుధాకర్ రెడ్డి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ప్రధమ వర్ధంతిని చౌటుప్పల్ మండల కేంద్రంలో సీపీఐ మండల పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పల్లె శేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడంతో పాటు భారత దేశ వ్యాపితంగా సీపీఐ పార్టీ ప్రజాపోరాటాలను విస్తృతం చేసారని అన్నారు. 2012 నుండి 2019 వరకు జాతీయ కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా1998,2004 సంవత్సరాలలో 2 పర్యాయలు ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, దేశంలో ముఖ్యమైన చట్టాలను రూపొందించడంలో సురవరం క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం కోసం పార్లమెంట్లో కొట్లాడి సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం, రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజి రద్దు చేయించడంలో జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించారని, ఆయన ఎంపీగా ఉన్న సమయంలో డిండి,నక్కలగండి ఎత్తిపోతల సాధన కోసం పాదయాత్ర చేశారన్నారు .ఆయన ఉపన్యాసాలు శత్రువును సైతం మెప్పించేలా ఉండేవని అలాంటి నాయకుడు నేడు మనమధ్య లేకపోడం, దేశ ప్రజలకు, సీపీఐ పార్టీకి, కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటని వారి స్ఫూర్తిని భావితరాలకు అందేలా అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, కొండూరి వెంకటేష్,టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, రహమాన్, దాసరి కృష్ణ, ఉబ్బు దర్శన్, మనోహర్ లు పాల్గొన్నారు.